
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 14 | మార్చి | 2025 | పేజీలు:7



# నేడు పోలీస్ యాక్ట్ అమలు



## మద్యం దుకాణాలు, బార్లు బంద్
## సీపీ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ.. పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన

- మిగతా 6లో

## రైతుల పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సాగునీరు వృథాకాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- చివరి ఆయకట్టు వరకు నీటి నిర్వహణ చేపట్టాలి
- పాలేరు రిజర్వాయర్ సందర్శన
- క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంటల పరిశీలన

6 లో



పంటపొల్లాల్లో ద్విచక్రవాహనంపై పర్యటిస్తున్న కలెక్టర్

## మార్చి చివరి వరకు రైతు భరోసా నిధులు జమ చేస్తాం
## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
## అధికారులతో కలిసి పనులు పరిశీలన



# యాతాలకుంట టన్నెల్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలి



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** యాతాలకుంట టన్నెల్ పనులు వేగంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లిలోని యాతాలకుంట టన్నెల్ పనులను, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ లతో కలిసి ట్రాక్టర్ స్వయంగా నడుపుకుంటూ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గానికి మంచి పేరు ఉందని అన్నారు. మన ఖమ్మం జిల్లా తలాపున పారుతున్న గోదావరి నదిని వినియోగించుకోవడం వల్ల మన ప్రాంతానికి కరువు శాశ్వతంగా దూరమవుతుందని అన్నారు. గతంలో దుమ్ముగూడెం మొదలు పెట్టినా, వైయస్సార్ హయాంలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రతిపాదన తెచ్చిన, శ్రీరాముని దయతో నేడు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం జరుపుకుంటున్న గోదావరి నీటి కోసమేనని, ఈ ప్రాజెక్టులో పాలుపంచుకునే అవకాశం లభించిందని అన్నారు. గిరిజన ప్రాంతాలకు పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం కల్పించామని అన్నారు. రైతులు లాభసాటి

- మిగతా 6లో

## సాగునీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

### పాలేరు రిజర్వాయర్‌ను సందర్శించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

7 లో



ముందస్తు ప్రణాళికలతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు సమిష్టిగా రైతుల పంటలను కాపాడేందుకు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం పాలేరు నియోజక వర్గంలో జిల్లా కలెక్టర్ ముజేమ్మిల్ ఖాన్ పర్యటిం చారు. తొలుత పాలేరు రిజర్వాయర్ ను అధికారు లతో కలిసి సందర్శించి ప్రాజెక్టు నీటి నిల్వ సావ ర్థ్యం,వాటర్ ఇన్ ఫ్లో లెవల్స్, సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు వదులుతున్న జలాల అవుట్ ఫ్లోను పరిశీలించారు.

- కూసుమంచి, (ప్రజా జ్యోతి)

# వైభవంగా స్వామివారి కళ్యాణం

## భారీగా తరలివచ్చిన భక్తులు

సింగరేణి మం డల కేంద్రంలో గల సంత శ్రీవెంకటేశ్వర స్వామి ఆల యంలో గురువారం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నల్ల మోతు శేషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కల్యాణ మహెూత్సవం మంత్రోచ్చరణల మధ్య,మంగళ వాయి ద్యాలతో స్వామి వారి కళ్యాణం అత్యంత కనుల పండగ నిర్వహించారు.

కారేపల్లి, మార్చి 13, (ప్రజా జ్యోతి)

4 లో



## టీడీపీ కార్యాలయంలో పేదలకు నిత్యాన్నదానం



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 40 రోజులుగా పేద ప్రజలకు నిత్యాన్నదాన కార్యక్రమం జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కేతినేని హరీష్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో భాగంగా జిల్లా కేంద్రంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికి సుమారుగా రోజుకు 150 నుంచి 200 మందికి అన్నదానం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాల్లూరి నారాయణరావు, చల్లగొండ్ల రమేష్, కొలికొండ మురళి, సంపత్ కుమార్, చింతనిప్పు నాగేశ్వరరావు, నరసింహారావు, చావా నరేందర్, బాబు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రిలే నిరహార దీక్షలు ప్రారంభం



దీక్షలో కూర్చున్న నాయకులు

**కల్లూరు, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి లు గా వర్గీకరించి అసెంబ్లీలో తక్షణం చట్టం చేయాలని,ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్ 1, గ్రూప్ 2 వంటి ఎలాంటి ఉద్యోగ నియామకాలు ఆపాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ నాయకత్వంలో కల్లూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీల్లో ఏబిసిడి లుగా వర్గీకరణ చేసి, ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అలా జరిగితేనే సమ న్యాయం జరిగినట్లు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు ఆదూరి కిరణ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బొక్క వెంకటేశ్వర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు ఖమ్మంపాటి పుల్లారావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగల వెంకటేశ్వర్లు, కొరకొప్పు ప్రసాద్,కంభంపాటి బాబురావు, ఆదూరి రాజశేఖర్, రావూరి సీతారాములు కనకపుడి జయరాజు,కొత్తపల్లి వీరేందర్, చెరుకుపల్లి శేఖర్,ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు,దేవదాసు,వేల్పుల వరదయ్య, వెంగల సురేష్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లక్కినేని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** పట్టణానికి చెందిన నిర్మల్ అడిషనల్ కలెక్టర్ లక్కినేని కిషోర్ కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. కిషోర్ మాతృమూర్తి ఇటీవల కాలం లో మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి సండ్ర వెంకట వీరయ్య పుష్పాం జలి ఘటించి, నివాళులు అర్పించి, కుమారులు లక్కినేని. వెంకటప్రసాద్ (విశ్రాంతి ఉపాధ్యాయులు), అడిషనల్ నిర్మల్ జిల్లా కలెక్టర్ లక్కినేని కిషోర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,కాటంనేని వెంకటేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్,షేక్ కమ్లి,పెనుబల్లి మండల బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు,సిహెచ్ కిరణ్ కుమార్,ఉబ్బన వెంకటరత్నం సయ్యద్ రావుఫ్,దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, బీరెల్లి పురుషోత్తం, బానోత్ కృష్ణ, రామవరపు ప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

# పాఠశాలల్లో ముందస్తు హోలీ వేడుకలు

ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) : స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం హెూలీ సంబరాలతో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. ఒకరికొకరు సహజసిద్ధమైన రంగులు పూసుకుంటూ ఎంజాయ్ చేశారు. పాఠశాల మైదానంలో గన్నుల్లో రంగులు నింపి తమ స్నేహితులకు రంగులు పూస్తూ సరదా సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంతకాలంలో ప్రకృతి రమణీయతను సూచిస్తూ అనాదికాలం నుంచి హెూలీ సంబరాలను జరుపుకుంటున్నామని తెలిపారు. పురాణాల కాలంలో బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల వసంతంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులతో చలికాలం నుంచి వేసవి కాలానికి ప్రవేశిస్తున్న తరుణంలో సహజ సిద్ధమైన రంగులను పూసుకోవడం ద్వారా శరీరం కొత్త వాతావరణానికి అలవాటు పడే విధంగా పూర్వకాలం నుంచి హెూలీ సంబరాలు జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తున్నదని వివరించారు. తమ పాఠశాలలో హెూలీ పర్వదిన ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మనదేశ విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు హెూలీ వేడుకలు ప్రతీకలు గా నిలుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# 'త్రివేణి'లో హోలీ..

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** హోలి పండుగ సందర్భంగా పాఠశాలలకు సెలవు ఉండడంతో ఒక రోజు ముందుగానే ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో విద్యార్థులు హోలి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. రంగుల పండుగ సందర్భంగా వినియోగించే రసాయన రహిత రంగులు వాడాలని, పర్యావరణహితంగా శరీరానికి హాని కలిగించనివిగా ఉండాలని అన్నారు. రసాయనాలు కలిపిన రంగులు వాడడం వల్ల చర్మ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు పిల్లలు వాటిపై అప్రమత్తత కలిగి ఉండాలన్నారు. ఆనందమైన వాతావంణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. హోలీ పండుగ వివిధ రంగుల మిశ్రమమని, మనిషి జీవితంలో ఉండే అనేక రకాల అంశాలకు ఈ రంగులు ప్రత్యేకంగా నిలుస్తాయని అన్నారు. అన్నిరంగులు కలిసిన ఇంద్రధనస్సు ఎంత అందంగా ఉంటుందో మానవ జీవితం కూడా అంత అందంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్ సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# 'గాదె' మృతి మనందరికీ తీరని లోటు

**రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** గాదె సత్యనారాయణ మృతి మనందరికీ తీరని లోటని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన సత్యనారాయణ దశదిన కర్మను గురువారం నిర్వాహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌తో పాటూ పలువురు హాజరై సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఎన్‌టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో గాదె సత్యనారాయణ చేరి ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. సతుపల్లి ప్రాంతానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల, డీసీసీ అధ్యక్షుడు



మాట్లాడుతున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

# ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా సాంకేతికంగా మరిన్ని అంశాలు జోడించి టీజీఎస్పీడీసీల్ యాప్ ను రూపొందించడం జరిగిందని, వినియోగదారుల సౌకర్యార్థం 20 ఫీచర్లతో కూడిన టీజీనపీడీసీల్ యాప్ సేవలు అందిస్తున్నామని ఇనుగుర్తి శ్రీనివాసా చారి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ . ఖమ్మం పేర్కొన్నారు.

**ఈ క్రింది విధంగా రిపోర్ట్ ఆన్ఆ ఇన్సిడెంట్.**
ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగిన ఇందులో జీపీఎస్ లొకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్ లోని కెమెరా నుండి ఆ సంఘటను ఫోటో తీసి పంపవచ్చు . తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది. వెంటనే ఆ అధికారి స్పందించి ఆ సమస్యను పరిష్కారం చేస్తారు.

**కన్స్యూమర్ గ్రీవెన్సెస్ న్యూ కంప్లైంట్..**
వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపరచవచ్చును. వారి మీటర్ నెంబర్, సమస్య తాలూకు వివరాలు ఇందులో నమోదు చేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది. విద్యుత్ కు సంబంధించిన ప్రతి అంశంపై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు.

**కంప్లైంట్ స్టేటస్..**
ఫిర్యాదు చేసిన సమస్య స్టేటస్ ను ఇందులో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు.

**రి ఓపెన్ఆకంప్లైంట్:** ఫిర్యాదు చేసిన సమస్య పై సంతృప్తి చెందకపోతే మరల పునరావృతం చేసుకునే వీలుందన్నారు.

**సెల్ఫ్ రీడిఆగ్..**
ఇందులో వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది. ప్రతినెలవారి విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకోవచ్చన్నారు.

**ఈ బిల్స్ :** నెల వారి విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని చెల్లించవచ్చు . ఇది చాల సులభం, సౌకర్యవంతం, వేగవంతం, సురక్షితం. సమయం

విద్యుత్ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి



ఆదా చేసుకోవచ్చు. కేవలం రెండు నిమిషాల్లో చెల్లించవచ్చు. మారుతున్నా కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్ గ మారుతుంది కనుక ఇలా చెల్లింపుచేయం శ్రేయస్కరం.

**బిల్ హిస్టరీ :** వినియోగదారులు చెల్లించిన విద్యుత్ బిల్లుల చెల్లింపు గత చరిత్ర ఇందులో చూసుకోవచ్చని తద్వారా ప్రతినెల బిల్లు ఎంత వస్తుంది పోల్చుకోవచ్చని అన్నారు. అలాగే విద్యుత్ వినియోగడం ఏ నెల ఎంత పెరిగిందని చూసుకోవచ్చని తద్వారా పొదుపు చేసుకొని బిల్లు తగ్గించుకోవచ్చన్నారు.

**ఆన్ఆలైన్ఆమెంట్ హిస్టరీ :** ఆన్ లైన్ ద్వారా చెల్లించిన తాలూకు సమాచారం ఇందులో ఉంటుందని వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించిన సమాచారం ఇందులో వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు.

**కొత్త సర్వీస్ స్థితి :** కొత్త సర్వీసుల రిలీజ్ స్థితి గతులను ఎప్పటికప్పుడు అప్లికేషన్ నంబర్ ఎంటర్ చేసి తెలుసుకోవచ్చన్నారు . దీని వలన కొత్త సర్వీసుల మంజరి వేగవంతం అవుతాయాన్నారు. సమయం వృధా కాకుండా వేగవంతంగా కొత్త సర్వీసుల మంజూరు జరుగుతాయన్నారు.

**లింక్ ఆధార్ మొబైల్ :** వినియోగదారుల ఆధార్, మొబైల్ నంబర్లు లింక్ చేసుకోవడం వలన విద్యుత్ బిల్లుల ప్రతి సమాచారం ప్రతి నెల ఫోన్ లకు సమాచారం అందుతుందని, అలా సమాచారం రావడం వలన వెంటనే యాప్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని అన్నారు .

**డొమెస్టిక్ బిల్ క్యాలిక్కులెటర్ :** వినియోగదారుల నెల వారి విద్యుత్ వినియోగం తాలూకు మీటర్ రీడింగ్ వివరాలు ఇందులో పొందుపరుస్తే బిల్లు తాలూకు పూర్తి సమాచారం వివరాలు చూపడం జరుగుతుందని చెప్పారు.

**కొత్త కనెక్షన్ఆలా తీసుకోవాలి :** కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి సంబంధించిన పూర్తి ఇందులో పొందుపరచడం జరిగిందని, ఆ వివరాల అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

**పేరు, లోడ్ఆమార్పు గురించి :** విద్యుత్ మీటర్ పేరు మార్పు గురించి సవివరాలు, లోడ్ గురించి వివరాలను ఇందులో ఉన్నాయని, ఇందులోని వివరాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**పవర్ కంజంప్షన్ఆగైడ్ఆలైన్స్ఆ:** విద్యుత్ ఉపకరణాలు ఎంత వాడితే ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో ఇందులో వివరించారు.

**టారిఫ్ డీటెయిల్స్ :** విద్యుత్ వినియోగం చార్జీల వివరాలు క్యాటగిరీల వారీగా ఇందులో సవివరంగా ఉంటాయని , గృహ వినియోగదారులు , గృహేతర వినియోగదారులు , పరిశ్రమలు తదితర వివరాలు క్యాటగిరీల వారీగా చార్జీల వివరాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు.

**ఎనర్జీ ఆవింగ్ టిప్స్ :** ఇందులో విద్యుత్ ఉపకరణాలు వాడుతున్నపుడు ఆచరించవలసిన పొదుపు సూచనలు విపులంగా పేర్కొన్నబడ్డాయని, విద్యుత్ పొదుపు చేయడానికి సూచనలను అనుసరించి విద్యుత్ ను పొదుపు గా వాడుకోవాలని కోరుతున్నారు.

**ఆఫ్టీ టిప్స్ :** విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలను వివరించడం జరిగిందని, ఎప్పటికప్పుడు వినియోగదారులను అప్రమత్తం చేస్తున్నామని విద్యుత్ అనేది ప్రమాదకరం అని ప్రతి ఒక్కరు గుర్తించాలని, స్వీయ నియంత్రణ ముఖ్యమని, ఎట్టి పరిస్థితిల్లో స్వంతంగా రిపేర్లు చేయకూడదని ఈ సందర్భంగా కోరారు .

**ఫీడ్ఆబ్యాక్ :** వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల ఇక్కడ అభిప్రాయాన్ని పంచుకోవచ్చని , ఇది చాల ముఖ్యం అని అందుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకొని మరింత మెరుగైనసేవలు అందించేందుకు దోహదపడుతుందని చెప్పారు .

**మై అకౌంట్ :** మై అకౌంట్ లో వినియోగదారుల పూర్తి వివరాలు ఉంటాయని వారి మీటర్ తాలూకు వివరాలు, తదితర సమాచారం ఉంటుందని అన్నారు.

**వినియోగదారుల బిల్లు సమాచాఆరం :** వినియోగదారుల బిల్లు తాలుకు సమాచారం ఉంటుందని, ఇందులో వినియోగదారుల సర్వీస్ నంబర్ ను నమోదుచేసి బిల్లు వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

**వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాఆలు :**
వినియోగదారుల పరిధిలోని అధికారి ని సంప్రదించాలంటే ఇందులో నుండి తెలుసుకోవచ్చని అన్నారు. వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న మీ పరిధిలోని అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని అన్నారు . ఇలా అధికారిని సంప్రదించే అవకాశం చేర్చడం జరిగిందని వివరించారు.

**కాంటాక్ట్ ఆజ్ :** ఇందులో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నంబర్లు ఉంటాయని, సమస్యల పరిష్కారం కొరకు సంప్రదించి , సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఉందని అన్నారు . ఆ టోల్ ఫ్రీ నంబర్లు 18004250028, 1912 . వినియోగదారులు తమ మొబైల్ ఫోన్లో టీజీనపీడీసీల్ యాప్ను డౌన్లోడ్ చేసుకొనిపై సేవలు పొంది మరింత నాణ్యమైన, మెరుగైన సేవలు పొంది సంస్థ కు సహకరించి , సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వ్యక్తం చేశారు.

# సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం: కార్పొరేషన్ కమిషనర్

## 57వ డివిజన్లో సుడిగాలి పర్యటన

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఖమ్మం మున్సిపల్ కమిషనర్ శుక్రవారం స్థానిక 57వ డివిజన్లో సుడగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, స్థానిక కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం డివిజన్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్వాడీలో డైనింగ్ టేబుల్, చైర్స్ కొరతలను తెలుసుకున్నారు. అలాగే డ్రైనేజిలు, సీసీ రోడ్లు పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ ముస్తఫా, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవుళ్ల ప్రసాద్, డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్, వైస్ ప్రెసిడెంట్ దేవి సింగ్, రాజా, పరుశరామ్, మలేష్, మస్తాన్, మోహన్, రవీందర్, భద్రం, మౌలాలి, యాకుబ్, వజీర్ అలియా, కనకరాజు, డివిజన్ ప్రజల, నాయకులు పాల్గున్నారు.





# రాష్ట్ర ప్రజలకు మాజీ ఎంపీ నామా హోలీ శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** హోలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వ రరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలసి జరుపుకునే హెూలీ పండుగలో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందని నామ పేర్కొన్నారు. ఐక్యత, సామరస్యం, పరస్పర అభిమానానికి హెూలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉపయోగించకుండా సహజమైన రంగులతో హెూలీ జరుపుకోవాలని సూచించారు.

# అరవింద భాయికి నివాళులర్పించిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ శేరిలింగంపల్లి మండల నాయకుడు,ఖాజాగూడ మాజీ కార్పోరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాతృమూర్తి స్వర్గీయ అరవింద భాయి చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఈనెల 5వతేదీన మృతి చెందగా, గురువారం శంషాబాద్ జైత్రి గ్రాండ్ కన్వెన్షన్ హాలులో దశదిన కర్మకాండ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు రౌతు కనకయ్య, చెరుకూరి శేషగిరిరావు,తూడి ప్రవీణ్ తదితరులతో కలిసి స్వర్గీయ అరవింద భాయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.వారు అరవింద భాయి కుమార్తె మంజుల,కుమారులు రాజు, సాయిబాబాలను పరామర్శించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.



నివాళులర్పిస్తున్న ఎంపీ వద్దిరాజు

# దివ్యాంగులు బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

## సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి

**కల్లూరు, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** ఆర్టీసీ అందిస్తున్న 50% రాయితీతో కూడిన బస్ పాస్ లను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి దివ్యాంగులను కోరారు. గురువారం మండల పరిధిలోని పేరువంచ గ్రామపంచాయతీలో రిటైర్డ్ టీచర్ కీసర.మోహన్ రెడ్డి ఆర్థిక సహకారంతో బస్పాసులను ఆమె దివ్యాంగులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణికులకు అనేక రాయితీలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆర్టీసీ బస్సులలో అర్హులైన దివ్యాంగులు ఈ బస్ పాసుతో పల్లె వెలుగు,ఎక్స్ప్రెస్,డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. దివ్యాంగులకు సహాయ పడాలి అనే సంకల్పంతో వారికి అందించే బస్ పాసులకు అయ్యే ఖర్చును తాను భరిస్తాను అని ముందుకు వచ్చిన దాత మోహన్ రెడ్డిని ఆమె అభినందించారు. సత్తుపల్లి వచ్చి బస్పాసులను తీసుకోవలసిన అవసరం రాకుండా వారి స్వగ్రామంలోనే ఆర్టీసీ వారు ఏర్పాటు చేసే బస్ పాస్ మేళాలో అర్హులైన దివ్యాంగులు అందరు పాల్గొని బస్సు పాస్ లను తీసుకోవాలని ఆమె కోరారు. ఈ



దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందిస్తున్న దృశ్యం

బస్ పాస్ క్యాంపు నందు 55 మంది దివ్యాంగులు పాస్ లను పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, విలేజ్ బస్ఆఫీసర్ కిన్నెర ఆనందరావు,సిబ్బంది సాంసన్, ఎం.రత్నాకర్,దాత కీసర మోహన్ రెడ్డి,పి భరత్,కీసర.శ్రీనివాస్ రెడ్డి,మురళీ,కె.బన్నీ,బి.వెంకటేశ్వరరావు, యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ప్రసాదం పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ దంపతులు



**కారేపల్లి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి సంత ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం స్వామి వారి కల్యాణం కనుల పండువగ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద నిమిత్తం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, సింగరేణి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మండేపూడి శ్రీనివాసరావు, రాణి దంపతులు తిరుపతి దేవస్థానం నుంచి 200 లడ్డులు స్వామివారి కల్యాణానికి వచ్చే భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. గురువారం ఆలయ ఈవో నల్లమోతు శేషయ్య, ఆలయ సిబ్బందికి ప్రసాద వితరణ చేశారు. అలాగే స్వామివారి ముఖ మండపంలో రూ.60 వేల విలువగల టైల్స్ వేపిస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు చేపించి స్వామి ప్రసాదం అందజేశారు.

## ముగిసిన ఇంగ్లీష్ కాంపిటీటివ్ సర్టిఫికెట్స్ కోర్స్



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** గత నెల రోజులు గా పోటీ పరీక్షల కోసం ఇంగ్లీష్ గ్రామర్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించిన ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ఇంగ్లీష్ విభాగపు ప్రత్యేక శిక్షణ గురువారంతో ముగిసింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.మొహ్మద్ జాకిరుల్లా సర్టిఫికెట్లను గ్రామర్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి సర్టిఫికెట్ కోర్సును నిరంతరాయంగా కొనసాగించిన ఇంగ్లీష్ విభాగానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విభాగాధిపతి డా.ఏ.నర్సమ్మ, ఐ.క్యూ. ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్. శాస్త్రి,డా. బానోత్ రెడ్డి, ఇంగ్లీష్ అధ్యాపకులు కోర్సు కోఆర్డినేటర్ డా.ఎం. రాంబాబు,డా.బంగారి,డా.విజయలక్ష్మి, సరిత, శివాజీ, కోటేశ్వరరావు ఇతర విభాగాల అధ్యాపకుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరంలో పలు దుకాణాలకు జరిమానా



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్ పరిధిలో మున్సిపల్ అధికారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకొనందుకుగాను రోడ్డు మీద చెత్త వేసినందుకు గాను జరిమానా విధించడం జరిగినది. 37వ డివిజన్లో ఆదర్శ్ ఫ్యాషన్స్ అండ్ మెన్స్ క్లబ్ వారు ట్రేడ్ లైసెన్స్ తీసుకోనందున వారికి 2,000 జరిమానా విధించడం జరిగినది. 37 డివిజన్ ఆర్ఎస్ ఫ్యాషన్స్ సిటీ మెన్స్ షాపులు వారు ట్రైన్ లైసెన్స్ తీసుకోనందున 2000 రూపాయలు జరిమానా విధించడం జరిగినది. 37వ డివిజన్ తెలంగాణ ఏజెన్సీ వారు ట్రైన్ లైసెన్స్ తీసుకోనందున 5000 రూపాయలు, 9వ డివిజన్ జి సత్యనారాయణ పండ్ల వ్యాపారి రోడ్డు మీద చెత్త వేసినందుకు గాను 500, 9వ డివిజన్ ఏ రమేష్ పండ్ల వ్యాపారి రోడ్డు మీద చెత్త వేసినందుకు గాను 1000, 3 డివిజన్ %శ్రీవమ్ఖుతీఖుఎ ం/శీ ఋఋఖు తీఖుఎంఱ% దుకాణం వారు రోడ్డు మీద చెత్త వేసినందుకు గాను 2000 రూపాయలు జరిమానా విధించడం జరిగినది.



# వైభవంగా స్వామివారి కళ్యాణం

### భారీగా తరలివచ్చిన భక్తులు

**కారేపల్లి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల కేంద్రంలో గల సంత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నల్లమోతు శేషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కల్యాణ మహోత్సవం మంత్రోచ్ఛరణల మధ్య,మంగళ వాయిద్యాలతో స్వామి వారి కళ్యాణం అత్యంత కనుల పండగ నిర్వహించారు.అంతకుముందే స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ఆభరణాలను ధరించారు. రంగురంగుల పూలతో అలంకరించిన వేధిక పైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం,కంకణ ధారణ రక్షాబంధన్,పాదపక్షాళన,జీలకర్ర బెల్లం వంటి కళ్యాణ తంతును చేశారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య వేద పండితులు బి.వాసుదేవ శర్మ, దేవేంద్ర ధోనిశర్మ,బొల్లోజు సతీష్ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు.అనంతరం తలంబ్రాల ఘట్టం నిర్వహించారు.కళ్యాణ పీటల మీద భక్తులు సురేందర్ మనియార్-వందన, నాగేశ్వంరావు, రేవతి,శ్రీనివాసరావు-అనురాధ దంపతులు కూర్చున్నారు.వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు.దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కిటకిటలాడింది. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను, అన్నదాన ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మూడు మోహన్-జ్యోతి,విగ్రహ దాత పెండ్యాల లక్ష్మీనారాయణ-నాగమణి లతోపాటు గ్రామ పెద్దలు,ప్రముఖ వ్యాపారులు,పాత్రికేయులు, మహి ళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మోడీ పాలనలో రాజ్యంగ సంస్థలు నిర్వీర్యం

### ఎర్రజెండా వీరుల జీవితం మార్గదర్శకం



**కారేపల్లి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని, మాటల గారడీతో పాలన సాగిస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు. సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరిపోతు నాగయ్య సంస్మరణ సభ మండల కార్యదర్శి కే. నరేంద్ర అధ్యక్షతన జరిగింది. నాగయ్య స్థూపాన్ని పి.సోమయ్య, జెండాను పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో పి సోమయ్య మాట్లాడుతూ కేంద్రం లోని మోడి ప్రభుత్వం కులమత ఉన్మాద చర్యలతో ప్రజలను విభజించి పాలన సాగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను ఏమార్చి రాజ్యాంగ విరుద్ధంగా పాలన సాగిస్తుందన్నారు. పేదల బాధలు తీర్చటానికి పోరాడేది ఎర్రజెండా అని ఆ ఎర్ర జెండా కోసం తమ జీవితాలను అర్పించిన వీరులు ఆదర్శ జీవితం మార్గదర్శకమని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక కర్షక పేదలకు ఏకైక సిద్ధాంతం మార్క్సిజమని పేదల సమస్యల పరిష్కారానికి అదే ఆయుధమన్నారు. వ్యవసాయ కార్మికులు ,రైతులు ,గిరిజన, గిరిజనేతర పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల్లో ఎరిపోతు నాగయ్య ముందుండి పోరాడారని గుర్తు చేశారు. పార్టీని శత్రువు దాడుల నుండి కాపాడడంలో నిర్బంధాలను తట్టుకొని రక్షణ కవచంగా నిలబడ్డారని కొనియాడారు. నాగయ్య మార్గంలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు వజ్జా రామారావు, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, సూరభాక ధనమ్మ, వల్లబోయిన కొండలరావు ,కల్తీ రామచంద్రయ్య, మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య ,కరపటి సీతారాములు, కరపటి రాంబాయి, రాసబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, రేమల్ల వీరస్వామి ,భానోత్ కిషన్, రాచర్ల రణధీర్, బాదావత్ శ్రీను, బచ్చల బుజ్జమ్మ, శేరు లలితమ్మ, పుప్పాల రమ, భారత లక్ష్మి, మాచర్ల రమేష్, రేమల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

**అటవీ క్యాంప్, హైదరాబాద్ పర్యాటక ప్రాంతాల సందర్శనకు ప్లాన్ చేయాలి**

**బాలల సదనంలో పిల్లలకు కంప్యూటర్ విద్య అందేలా చర్యలు**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** బాలల సదనంలో ఉన్న పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బాల సదనం పిల్లలతో ముచ్చటించారు. పిల్లలను క్యాంటీన్ కు తీసుకుని వెళ్లి స్వయంగా భోజనం, స్వీట్ వడ్డించి, వారితో కొంత సమయం ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బాల సదనం పిల్లలు ఆహ్లాదకరమైన జీవనం కొనసాగేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లలు ఇటీవలె వెళ్ళిన వండర్ లా అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పిల్లలతో కలిసి భవిష్యత్తులో అటవీ పర్యాటక ప్రాంతం సందర్శిద్దామని, గుడారాలు ఏర్పాటు చేసుకుని రాత్రంతా సరదాగా అక్కడే ఉండే విధంగా కార్యక్రమం ప్లాన్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలల సదనంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసుకొని పిల్లలకు ప్రాథమికంగా కోడింగ్ లాంగ్వేజ్, బ్రౌజింగ్, కెరియర్ గైడెన్స్ కు ఉపయోగపడే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ టూర్ లో భాగంగా టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ ను సందర్శించి పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరోద్దీన్, డిసిపియూ విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

### ఎస్ ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ హెచ్ రాజేష్



**కారేపల్లి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** బేసిక్ నాలెడ్జ్ ని విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే ఉపాధ్యాయులు అందించగలిగితే విద్యార్థులు మెరుగైన ప్రదర్శనతో రాణించగలరనిఎస్ ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ హెచ్ రాజేష్ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గల బ్రిలియంట్ స్కూలును గురువారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే క్రమంలో పిల్లలకు మీకు అర్థమైందా అని ప్రశ్నించినప్పుడు విద్యార్థులు తెలియకపోతే తెలవదు అని సమాధానం ఇస్తే మరోసారి ఆ అంశాన్ని ఉపాధ్యాయులు తెలుపుతారన్నారు. విద్యార్థులు దీంతోనే ప్రశ్నించేతత్వం అలవర్చుకొని తమ జీవితాలకు ఉజ్జల భవిష్యత్తును ఏర్పరచుకోవచ్చు అన్నారు.విద్యార్థుల్లో ప్రధానంగా బేసిక్ నాలెడ్జ్ ఎంత ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా విద్యా బోధన కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మందులు, శస్త్రచికిత్స వినియోగ వస్తువుల కోసం టెండర్ల ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం నందు కావాల్సిన మందులు, శస్త్ర చికిత్స సంబంధిత వినియోగ వస్తువులు, ప్రయోగశాల రసాయనాలు, కారకాలు, ఆర్థో ఇంప్లాంట్లు, క్యాత్-ల్యాబ్ ఇంప్లాంట్లు మొదలుగు వాటికి సంబంధించి రెండు సంవత్సరాల కాల పరిమితితో టెండర్స్ కోరుతున్నట్లు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల ఏజెన్సీలు దానికి సంబంధించిన టెండర్ ఫారం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ పేరున 10 వేల రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ / బ్యాంకర్స్ చెక్ రూపంలో చెల్లించి మార్చి 20 లోగా కార్యాలయ అన్ని పని వేళల్లో పొందాలని, పూర్తి చేసిన టెండర్ ఫారాలను తిరిగి ఏప్రిల్ 11 సాయంత్రం 5 గంటల లోగా అందజేయాలని మెడికల్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలి

- మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలిలి
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ తో కలిసి పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో మహిళా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అద్భుత పని తీరు కనబరుస్తున్నారని తెలిపారు. సమాజంలో కొంత మంది అమ్మాయిల పట్ల వివక్ష చూపడం మంచిది కాదని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలను సమానంగా చూడాలని, మహిళలను పూజించడం పేరుతో ఆర్థిక, వివిధ సామాజిక అంశాలకు దూరం పెట్టడం జరుగుతున్నదని, పూజిస్తాం కాని హక్కులు ఇవ్వం అనేది మంచి ఫలితాలు అందించదని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను పెంచాలని, విద్య, కెరీర్, ఆస్తి వంటి పలు అంశాలలో సమాన అవకాశాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలు, పోలీస్, ఆర్మీ, వైద్యం వంటి వివిధ రంగాల్లో కూడా మహిళలు రాణించాలని అన్నారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెంచాలని, కూతుర్లకు ఎటువంటి నిబంధనలు పెట్టవద్దని, పూర్తి స్థాయిలో చదివించాలని, వివాహాలకు తొందర పెట్టవద్దని అన్నారు. కుటుంబంలో భార్య, భర్త సమానమని, ఇద్దరు కలిసి ఇంటి బాధ్యతలు, పనులు పంచుకోవాలని అన్నారు. మహిళలు సొంత అస్థిత్వం పొందాలని కలెక్టర్ కోరారు. తన అమ్మమ్మకు చిన్నతనంలో పెళ్ళి జరిగిందని, పెళ్ళి తరువాత చదువుకొని పీ.హెచ్.డి. వరకు చదివారని, ఆమె చూపిన బాటలో నడిచి తమ కుటుంబం మంచి స్థాయి చేరుకుందని అన్నారు. పురుషులు తమ కోసం మాత్రం ఆలోచిస్తారని, మహిళలు అందరి బాగోగుల గురించి ఆలోచించడం జరుగుతుందని అన్నారు. కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగులందరూ ఎక్కడైనా తమ పరిసరాలలో ఆడ పిల్ల పుడితే వెంటనే స్వీట్ బాక్స్ తో వెళ్ళి వేడుకలు జరపాలని అన్నారు. వేలాది సంవత్సరాల నుండి వచ్చే తప్పుడు ఆలోచనలలో మార్పు తీసుకొని రావడానికి మనమంతా మనవంతుగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి మాట్లాడుతూలి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరా గాంధీ, మథర్ థెరిస్సా, కిరణ్ బేడీ వంటి మహనీయులు ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు మనమంతా పాటు పడాలని అన్నారు. వైద్య శాఖ తరపున మాతృ మరణాలను తగ్గించేందుకు సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బేటి బచావో, బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బాల సదనం చిన్నారులు, టి.జి.ఎస్.ఆర్.డబ్ల్యూ.ఎస్. డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, ఉపాధి కల్పన అధికారి మాధవి, చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ భారతి, కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు తమ అభిప్రాయాలను తెలిపారు. జిల్లా కలెక్టర్ మహిళల గురించి ఆలోచించి కలెక్టరేట్ లో అన్ని సౌకర్యాలు కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారని, ఆడ పిల్లలను, మహిళలను గౌరవించే వ్యక్తి కలెక్టర్ గా రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు. మహిళలను పురుషులతో సమానంగా చూసినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. 2024 లో 10/10 జి.పి.ఏ. సాధించిన పదవ తరగతి, ఇంటర్, వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన, ఎన్.సి.సి. విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, మెమోంటో లను డి.ఆర్.ఓ. పద్మశ్రీ అందజేశారు. అనంతరం మహిళా ఉద్యోగినులను డి.ఆర్.ఓ. ప్రశంసా పత్రం, మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రామ్ గోపాల్ రెడ్డి, కలెక్టరెట్ పరిపాలన అధికారి అరుణ, డిసిపియూ విష్ణు వందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, మహిళా ఉద్యోగులు, మహిళలు, బాల సదనం పిల్లలు, డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్‌కు అభినందనలు

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### అంబులెన్స్‌ను ప్రారంభించిన కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సత్వరం అందించేం దుకు అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ అందించిన అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కామేపల్లి / కారేపల్లి మండలంలోని గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను సత్వరం అందించేందుకు ఉపయోగపడే విధంగా ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ క్రింద అంబులెన్స్ అందించడం చాలా సంతోషకరమని అన్నారు. ఆర్.ఐ.ఎన్.ఎల్. మాధారం డోలమైట్ మైన్ డీజీఎం, ఇంచార్జ్ మైన్స్ బి.యు. వి.ఎన్. రాజు మాట్లాడుతూ, ఆర్ఐఎన్ఎల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్), కార్పొరేట్ ఎన్విబిలిటీ ద్వారా సమాజంలోని పేదలకు, వెనుకబడిన వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి, ఆర్. ఐ. ఎన్.ఎల్. - హెచ్.ఆర్.సీనియర్ మేనేజర్ పి. చిట్టి రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# నాకు న్యాయం చేయండి

### విలేకరుల సమావేశంలో బాధితుడు పతాని కృష్ణయ్యలి



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు పతాని కృష్ణయ్య మాట్లాడుతూ తాటిపూడి గ్రామం వైరా మండలం. నేను సివిల్ ఇంజనీరింగ్ లో మాస్టర్స్ డిగ్రీ ఉంది T G E W I D C శాఖలో సైట్ ఇంజనీర్ గా 23 సంవత్సరములు సంతృప్తికరంగా సేవలు అందించి యున్నాను . 2017 సంవత్సరంలో నేను %హూూ% నుండి తెలంగాణ విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ లో విలీనం అయిన తర్వాత మాతృశాఖ జీతాలు తీసుకొని మాకు ఇవ్వలేదు . ప్రస్తుత కలెక్టర్ అనుమతి ఉన్నప్పటికీ నన్ను ఉద్యోగంలోనికి తీసుకొనకుండా , బకాయి జీతాలు ఇవ్వకుండా తీవ్ర మానసిక వేదనకు తెలంగాణ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. విన్సెంట్ రావు మానసికంగా గురి చేశారు . వైరా శాసనసభ్యులు లెటర్ తెచ్చినప్పటికిని పై అధికారి స్పందించలేదు . పైగా నాపై లేనిపోని సాడీలు సంస్థ ఎండికి ఈ చెప్పారు . దాంతో సంస్థ ఎండి నన్ను వ్యక్తిగత దూషణ చేసేలా దోహదపడ్డారు . నాకు ఉద్యోగము మరియు పెండింగ్ బకాయిలు ఇస్తానని నమ్మించి నా ఆర్టిఐ దరఖాస్తును విర మింపజేసి , నాకు ఉద్యోగమ, బకాయలు ఇవ్వకుండా మోసం చేశారు . కనుక నా ఉద్యోగము మరియు నా బకాయిలు ఇప్పించి నన్ను ఆదుకోవాలని కోరారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి : ఎస్సై హరిత



**కల్లూరు మార్చి 13 (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశానుసారం హెూలీ పండుగ వేడుకలు జరుపుకునే ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై హరిత మండల ప్రజలకు తెలియజేశారు.రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన,వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగుతూ పరిచయం లేని వ్యక్తులపై రంగులు చల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన,గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని ఆమె అన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా నేడు 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ , మున్నేరు,రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు,పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సిపి సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు.

**మద్యం దుకాణాలు,బార్లు బంద్‌ఆ**

హెూలీ పండుగ సందర్భంగా నేడు 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు.కల్లు దుకాణాలు,వైన్ షాపులు,బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు.నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నేడు పోలీస్ యాక్ట్ అమలు

(మొదటిపేజీ తరువాయి)

కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ , మున్నేరు , రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

**మద్యం దుకాణాలు, బార్లు బంద్‌**

హెూలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు(%ఔఅవ ఒష్ట్రశీజూం%), బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అడేపు వీరబాబుకు జర్నలిస్టుల ఆర్థికసాయం



**కూసుమంచి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో వర్కర్ గా పని చేసిన కూసుమంచి మండలం గైగొళ్ళపల్లి గ్రామానికి చెందిన అడెపు వీరబాబు కు కూసుమంచి మండల జర్నలిస్ట్ లు ఆర్థిక చేయూతను అందించారు. గత కొద్ది నెలల క్రితం క్యాంప్ కార్యాలయ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అడేపు వీరబాబు తీవ్రంగా గాయపడ్డాడు. సుమారు నెల రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం డిచార్జీ అయ్యి కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంలో వైద్యసేవలు పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్య సేవల కోసం కూసుమంచి మండలం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు గురువారం ఆయన నివాసానికి వెళ్ళి వీరబాబు ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పారు. అతనికి, ఆయన కుటుంబానికి సపోర్ట్‌గా ఉంటామని భరోసా ఇచ్చారు. భవిష్యత్ లో జర్నలిస్టులకు చేతనైన సహాయం చేస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా పెంద్ర అంజయ్య మాట్లాడుతూ మండలంలో కొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు జర్నలిస్టులు సిద్ధంగా ఉన్నామని తెలిపారు . గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గట్టుసింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, మాతంగి భార్గవ్, కొండా శ్రీనివాస్ రావు, సారబుడ్ల గోవిందా రెడ్డి, గరిణి నాగేశ్వరరావు, ఇరుగు శ్రీనివాస్ రావు, కొలికపొంగు సతీష్, పోశం నాగార్జున, భూక్యా రాజేష్, రాయబారపు రమేష్, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, వడ్డెబోయిన వెంకయ్య, మెదవరపు రాంబ్రహ్మం, వేముల జనార్ధన్, కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా కలెక్టర్ ఐ.ఏ.ఎస్ ముజామిల్ ఖాన్ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఎస్ – %వీజుూూ% జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కే హసన్ , సయ్యద్ జిలాని టీ ఎస్ %వీజుూూ% కోశాధికారి రహీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హసన్ పాషా, అసోసియేట్ ప్రెసిడెంట్ అక్బర్ బాషా, వైస్ ప్రెసిడెంట్ ఎండ్ అస్లాం ఖాన్, యాకుబ్ పాషా, ప్రెస్ %ఆ% పబ్లిసిటీ సైదులు, ఐటీ సెక్రటరీ గాఫుర్, యూసఫ్, మైనారిటీ ఉద్యోగులు ఇల్యాజ్, యాకుబ్ పాషా, రహీం, తాజ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# రైతుల పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** చివరి అయకట్టు వరకు సాగునీరు అందే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు కలిసికట్టుగా రైతుల పంటలను కాపాడేందుకు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా పాలేరు రిజర్వాయర్ ను అధికారులతో కలిసి సందర్శించి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం, వాటర్ ఇన్ ఫ్లో లెవల్స్, సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు వదులుతున్న జలాల అవుట్ ఫ్లోను పరిశీలించారు. జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం సమస్యలు ఉంటే, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆనతరం కలెక్టర్ తల్లంపాడు గ్రామంలో రైతులతో కలిసి పోలాల్లో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. సాగునీరు కష్టాలు ఏమైనా ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. తల్లంపాడు కాల్వగట్టు నుండి యడవల్లి గ్రామంలోని పోలాలను ప్రత్యేక్షంగా చూసేందుకు రైతు బైక్ పై ప్రయాణించి మిర్చి, మొక్కజొన్న, టమాటా పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెకర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పంట నష్టాన్ని తగ్గించాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటితో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. సాగర్ క్రింద పంటలు ఎండి పోవడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టంగా తెలిపారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఆధిలారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులతో పాటు అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పంటల సంరక్షణకు సాగర్ జలాలు పాలేరు రిజర్వాయర్ నుండి సరఫరా జరుగుతుందని రైతులు ఎవరూ అందోళన చెందవద్దని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి సరిత, అధికారులు, తదితరులు ఉన్నారు.

# యాతాలకుంట టన్నెల్ పనులు వేగంతంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి )

పంట పండించుకునే దిశగా అవసరమైన సాగు నీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు తమ సమస్యల్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకుని రావాలని, పేపర్ లోలో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు స్పందించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. రైతు రుణమాఫీ క్రింద ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు చేసిందని, రైతు భరోసా నిధులను మార్చి చివరి నాటికి ఎకరానికి 6000 రూపాయల విడుదల చేస్తామని అన్నారు. పెండింగ్ సన్న రకం ధాన్యం బోనస్ డబ్బు త్వరలో జమ చేస్తామని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారి పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని, విజయవాడ జగదల్పూర్ రహదారి పూర్తి చేశామని, కొత్తగూడెం నుంచి హైదరాబాద్ రహదారి పనులు జరుగుతున్నాయని, సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు పనులు పూర్తి చేశామని, ఖమ్మం నుంచి దేవరపల్లి రాజమండ్రి పనులు ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ప్రస్తుతం తన ప్రథమ కర్తవ్యం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడమేనని మంత్రి అన్నారు. కొత్తగూడెంలోని జూలురుపాడు టన్నెల్, భూ సేకరణ పూర్తి చేసుకుంటే పాలేరుకు నీళ్ళు చేరుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి యాతాలకుంట టన్నెల్ పూర్తయితే లంక సాగర్ కు నీళ్లు వెళ్తాయని, సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం , అశ్వరావు పేట వైపు మొత్తం మూడు లక్షల ఎకరాల వరకు ఆయకట్టు లభిస్తుందని అన్నారు. యాతాలకుంట పనులు వేగవంతం చేయడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సంవత్సరం కాలంలో యాతాలకుంట టన్నెల్, సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి అదనపు ఆయకట్టు సాగు అవుతుందని అన్నారు. గోదావరి జలాలు వస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. భవిష్యత్తులో నీటికి కొరత ఉండని కారణంగా రైతులంతా హార్టికల్చర్ వైపు మారాలని, భవిష్యత్తులో వ్యవసాయానికి మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు. రైతులు లాభసాటి పంటలను పండించాలని మంత్రి తెలిపారు. బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని, అదే సమయంలో కెనాల్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందజేశామని అన్నారు. మిర్చి పంట ధర లేని కారణంగా రైతులు నష్టపోతుంటే మార్కెట్లో వ్యాపారులతో చర్చించి ధరను 500 రూపాయల వరకు పెంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎక్కడ పంట ఎండిపోయే పరిస్థితిలో లేదని అన్నారు. సత్తుపల్లి ట్రంక్ కెనాల్ భూసేకరణ కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతు అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల బలంగా విశ్వసిస్తారని కలెక్టర్ తెలిపారు. రైతు వేదికల ద్వారా ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో కొత్తగా 5700 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ గోదావరి నదిపై భారీ లిఫ్ట్, కెనాల్, టన్నెల్స్ నిర్మించి కష్టపడి రైతులకు సాగునీరు ప్రభుత్వం తీసుకొని వస్తుందని, ఈ నీటిని సంప్రదాయ పంటలకు కాకుండా ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు వంటి లాభసాటి పంటల సాగుకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఆయిల్ పామ్ పంటకు భారీగా సబ్సిడీ వస్తుందని అన్నారు. అశ్వారావుపేట దగ్గర ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని, రైతులు రాజులాగా బ్రతుకువచ్చని అన్నారు. గతంలో ప్రజలు రైస్ తక్కువ తినేవారు కాబట్టి ఆరోగ్యంతో జీవించారని అన్నారు. రైతులు చిన్న అడుగు ముందు వేస్తే చాలా లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దిక్షా రైనా, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాస చారి, ఎస్డీసీ రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల ఫైర్ సిబ్బంది నిర్లక్ష్యం



**కూసుమంచి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** ఫైర్ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు.కూసుమంచి మండలం కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా అగ్ని ప్రమాదాలు,విపత్తులు సంభవిస్తే వెంటనే స్పందించే విధంగా ఫైర్ స్టేషన్ కు సిబ్బందిని కేటాయించారు.కానీ అప్రమత్తంగా ఉండాల్సిన ఫైర్ సిబ్బంది సాయంత్రం ఐదు గంటలు దాటితే సర్వీస్ దుస్తులు తీసేసి లోదుస్తులు వేసుకొని నిర్లక్ష్యం వహిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లాల్సిన సిబ్బంది తాత్సారం చేస్తున్నారు.అప్పటికప్పుడు తయారై వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది.ఇక వారి స్టేషన్ లో అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సెల్ ఫోన్ లో బాతకాహనీలు,రీల్స్ చూస్తూ టైం పాస్ చేస్తున్నారు. దీనిపై అగ్నిమాపక శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వీరు ఆడిందే ఆట పాడిందే పాట గా మరిందనేది జగమెరిగిన సత్యం.ఇటీవల జరిగిన పలు అగ్ని ప్రమాదాల్లో సహితం పూర్తిగా దహనమైన తర్వాత ఫైర్ ఇంజన్ వెళ్లినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఫైర్ స్టేషన్ ఇంచార్జ్ అధికారి స్థానికంగా హెడ్ క్వార్టర్ లో ఉండకుండా ఖమ్మం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అతను ఫైర్ స్టేషన్ కు సమయపాలన పాటించక పోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్త మవుతున్నాయి.

# సాగునీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

## పాలేరు రిజర్వాయర్‌ను సందర్శించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**కూసుమంచి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** ముందస్తు ప్రణాళికలతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు సమిష్టిగా రైతుల పంటలను కాపాడేందుకు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ ముజేమ్మిల్ ఖాన్ పర్యటించారు. తొలుత పాలేరు రిజర్వాయర్ ను అధికారులతో కలిసి సందర్శించి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం,వాటర్ ఇన్ ఫ్లో లెవల్స్, సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు వదులుతున్న జలాల అవుట్ ఫ్లోను పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం సమస్యలు ఉంటే, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అధికారులను కోరారు..ఆనతరం తల్లంపాడు గ్రామంలో రైతులతో కలిసి పోలాల్లో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. సాగునీరు కష్టాలు ఏమైనా ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. తల్లంపాడు కాల్వగట్టు నుండి యడవల్లి గ్రామంలోని పోలాలను ప్రత్యేక్షంగా చూసేందుకు రైతు బైక్ పై ప్రయాణించి మిర్చి, మొక్క జొన్న, టమాటా పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగు నీరు సరఫరా సమర్ధవంతంగా చేసేందుకు నీటిపారుదల, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పంట నష్టాన్ని తగ్గించాలని అన్నారు.ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. సాగర్ క్రింద పంటలు ఎండి పోవడానికి వీలు లేదని స్పష్టంగా తెలిపారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్ల చేరేలా చూడాలని ఆధిలారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులతో పాటు అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పంటల సంరక్షణకు సాగర్ జలాలు పాలేరు రిజర్వాయర్ నుండి సరఫరా జరుగుతుందని రైతులు ఎవరూ అందోళలన చెందవద్దని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ అదేశించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏడి సరిత, తాసిల్దార్ కరుణ శ్రీ,ఏవో వాణి తదితరులు ఉన్నారు.

## పది విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత



**కూసుమంచి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** కూసుమంచిమండలం పరిధిలోని గురువారం జక్కేపల్లి గ్రామంలోని జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు కీర్తిశేషులు సోమిరెడ్డి నరసింహారెడ్డి( ఎస్పీ రెడ్డి) జ్ఞాపకార్థం అతని కుమారులు గురువారం విద్యాసామగ్రిని పిల్లలకు అందజేశారు. 17 మందికి ఫ్యాట్స్, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, స్కేళ్ళను, మిఠాయిలు,అర్జున్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, చేతుల మీదుగా పాఠశాల పిల్లలకు పంపిణీ చేశారు.పదో తరగతి పిల్లలందరికీ పరీక్షలు బాగా రాసి పిల్లలందరూ మంచి ప్రయోజకులు కావాలని శుభాకాంక్షలు తెలియజేశా.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ జక్కేపల్లి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారు చేస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో. దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని, పిల్లలకు నాణ్యమైన విద్యను (క్వాలిటీ ఎడ్యుకేషన్) అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని జక్కేపల్లి పాఠశాలలో చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యతో పాటు సకల సౌకర్యాలు పొందాలని స్కూల్ ఉపాధ్యాయురాలు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



# పీఎం కిసాన్ లింక్ ఓపెన్ చేస్తే మూడున్నర లక్షలు కట్

### పుసులూరి ఉపేందర్ చౌదరి భావోద్వేగం

**కూసుమంచి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా మూడు రోజుల క్రితం పీఎం కిసాన్ లింకు రావడం జరిగింది. కిసాన్ రుణం రావడం లేదని ఓపెన్ చేసాడు.సోమవారం సాయంత్రం రెండు లక్షల రూపాయలు మంగళవారం ఉదయం ఒక లక్ష ఏభై వేల రూపాయలు మొత్తం. మూడు లక్షల యాభై వేల రూపాయలు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా నుండి డబ్బులు మాయం అయినట్టు గమనించాడు. వివరాల్లోకి వెళితే కూసుమంచి మండల కేంద్రానికి చెందిన పుసులూరి ఉపేందర్ చౌదరి, వరి కోత మిషన్ల ఏజెంట్ ఉపేందర్ చౌదరి, మంగళవారం ఉదయం చెన్నైలోని ఉన్న వరి కోత మిషన్ల యజమానులకు అడ్వాన్సు రూపేన కొంత రుణాన్ని చెల్లిద్దామని ఫోన్ పేలో బ్యాలెన్స్ చూసుకొనగా ఉదయం బ్యాంకు ఖాతా ఖాళీ అయినది వెంటనే ఖమ్మంలోని సైబర్ క్రైమ్ పోలీస్ లను సంప్రదించి/ సమాచారం అందించాడు. వారు సాంకేతిక పరిజ్ఞానంతో పరిశీలించి సైబర్ నేరగాళ్లు పంపిన పీఎం కిసాన్ లింకు పిడిఎఫ్ రూపంలో ఓపెన్ చేయడం వలన మీ ఖాతా నుండి డబ్బులు కట్టయ్యాయని వివరణ ఇచ్చారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అకౌంట్ లో ఉన్న డబ్బులు వరి కోత మిషన్ల కొరకు అడ్వాన్సుగా పేమెంట్ చెల్లించాలని బ్యాంకులో ఉంచుకొని ఇలా జరిగిందని లబోదిబోమని బోరున విలపిస్తున్నాడు. దీనిపై మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి, మాట్లాడుతూ ఇటువంటి లింక్స్ వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని లేదంటే మీ సేవలో గాని మాకు డేటా వచ్చినప్పుడు మేమే చెప్తామని వివరణ ఇచ్చారు.వాట్సప్ మాధ్యమాల ద్వారా వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని పదేపదే కేంద్ర ప్రభుత్వం మొబైల్ లో డైలర్ టోన్ సమాచారం అందిస్తున్నారాని.రైతులు ఎటువంటి లింకులు ఓపెన్ చేసి మోసపోవద్దని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## తల్లాడ మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షల

### కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్



**తల్లాడ, మార్చి 13 ( ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండల ప్రజలకు సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, గొల్లగూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పండుగను ప్రజలందరూ కలిసి మెలసి జరుపుకోవాలని సూచించారు. రంగుల పండుగ హెూలీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చిన్నారులు, యువకులు, పెద్దలు, మహిళలు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు.

## హెూలీ పండుగను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మండల మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్



**కూసుమంచి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగ హెూలీ అని ఈ పండుగ ను సత్య యుగం నుంచి జరుపుకుంటున్నారని కూసుమంచి మండలం మాజీ ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహెూలీ పండుగను మండల ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువత హెూలీ జరుపుకున్న అనంతరం చెరువులోకి. బావుల్లో ఈతకు వెళ్లేవారు నీటిలో లోతు తెలియక మునిగిపోయే అవకాశాలు ఉంటాయి కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.పిల్లల తల్లిదండ్రులు మీ పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించండి పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

## పశ్రాంతంగా పండుగను నిర్వహించుకోవాలి



**కూసుమంచి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగ హెూలీ అని ఈ పండుగ ను సత్య యుగం నుంచి జరుపుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కంచర్ల పవన్ రెడ్డి తెలిపారు.హెూలీ పండుగను మండల ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా యువత హెూలీ జరుపుకున్న అనంతరం చెరువులోకి. బావుల్లో ఈతకు వెళ్లేవారు నీటిలో లోతు తెలియక మునిగిపోయే అవకాశాలు ఉంటాయి కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.పిల్లల తల్లిదండ్రులు మీ పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించండి పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

## డబల్ బెడ్రూం ఇళ్లు మంజూరు

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రకాష్ నగర్ పోలీస్ కమిషనరేట్ ఎదురుగా రోడ్డు వైండిగ్ లో ఇల్లుపోయిన ఐదుగురికి అల్లిపురం వద్ద ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మేయర్ నిరజ, 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మివెంకన్న చేతులమీదుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో ఖమ్మం కార్పొరేటర్లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

